పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ, బతుకమ్మ : పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని సీసీడీ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి అందజేశారు. బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన మొత్తం 286 మంది లబ్ధిదారులకు రూ. 2.86 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు.ఇందులో వర్ని మండలానికి చెందిన 67 మందికి రూ. 67 లక్షలు, చందూర్ మండలానికి చెందిన 33 మందికి రూ. 33 లక్షలు, మోస్రా మండలానికి చెందిన 16 మందికి రూ. 16 లక్షలు, రుద్రూర్ మండలానికి చెందిన 15 మందికి రూ. 15 లక్షలు, కోటగిరి మండలానికి చెందిన 96 మందికి రూ.96 లక్షలు, పోతంగల్ మండలానికి చెందిన 59 మందికి రూ. 59 లక్షల చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఏర్గట్ల తాసిల్దార్, ఎస్సైని సన్మానించిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు

ఏర్గట్ల, బతుకమ్మ :నూతనంగా కొలువుదీరిన ఏర్గట్ల గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం ఏర్గట్ల మండల తాసిల్దార్ జె మల్లయ్య, ఎస్సై పి రాజేశ్వర్ లను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుండాల ముత్తెన్న, ఉపాధ్యక్షుడు సుదనవేణి నాగరాజ్ గౌడ్, కోశాధికారి ముస్కు నర్సింగ్, కరెంటు శాఖ ఇన్చార్జ్ దండ బోయిన (మేకల) సాయన్న, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్గుల్ జాతీయ రహదారి పై బస్సు ను ఢీకొన్న లారీ

. . . ప్రమాదంలో 13మందికి గాయాలు . . . ముగ్గురికి తీవ్రగాయాలు

. . . సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

ఆర్మూర్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలోని అర్గుల్ జాతీయ రహదారి 44 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి సుమారు 7:30 ప్రాంతంలో కామారెడ్డి నుండి ఆర్మూర్ వస్తున్న టీ.జీ.యస్.ఆర్.టీ.సీ. టి.యస్.16.యు.బీ.2255 నెంబర్ గల అద్దె బస్సు ను సాయంత్రం సుమారు 7:30 సమయంలో అర్గుల్ గ్రామంలో ప్రయాణికుల దిశీచేవేస్తూ ఉండగా వెనుక నుండి హర్యానా రాష్ట్రానికి చెందిన యచ్.ఆర్.46.యు 5859 నెంబర్ గల లారీ, బస్సును ఢీకొట్టడంతో 13మందికి గాయాలయ్యాయి. దీంతో సమాచారం అందుకున్న నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్మూర్ కు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సంఘటనకు సంబంధించినటువంటి పూర్తి వివరాలను తెలుసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్ స్టాపర్లు , రోడ్డు డివైడర్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ను నియంత్రించి వాహనాలను జెసిబి సహాయంతో పక్కకు తరలించారు. అనంతరం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించారు. మెరుగైన వైద్య సేవల కోసం క్షతగాత్రులను నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీపీ వెంట ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ , జక్రాన్ పల్లి ఇంచార్జి ఎస్సై డిచ్ పల్లి ఎస్సై ఆరిఫ్ , ఇందల్వాయి ఎస్సై సందీప్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని..

నెహ్రూనగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభించిన సీపీ

బోధన్, బతుకమ్మ : మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం 20 సీసీ కెమెరాలను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడము ఎంతో సంతోషమని , ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని , సీసీ కెమెరాల ద్వారా పట్టణంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవం తంగా నిర్వహించవచ్చని , నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని హెల్మెట్ , సీట్ బెల్టు తప్పనిసరి ధరించాలని , డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ వాడకం నిషేధించాలని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని , డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే సంబంధిత పోలీసు వారికి తెలియజేయాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సెల్ ఫోన్ కి వచ్చేటటువంటి మెసేజ్ ను ఎవరు కూడా ఫార్వర్డ్ చేయవద్దని, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన సమాచారం ఎవరికి కూడా తెలియజేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ , నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ టౌన్ సిక్స్ ఎస్సై విట్టల్ రావు , ఉప సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ , రామ్ నగర్ సర్పంచ్ స్వామి గౌడ్ , తురాజ్ ఖాన్ , అమానుల్లా మాజీ సర్పంచ్, గ్రామ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.